క్లుప్తంగా

అఖండ హరినామ సంకీర్తనకు శ్రీఅన్నమయ్య భజన మండలి


కనకదుర్గమ్మకు పూజలు చేస్తున్న శ్రీఅన్నమయ్య భజన మండలి సభ్యులు

హుజూర్‌నగర్ : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధిలో అఖండ హరినామ సంకీర్తనకు హుజూర్‌నగర్‌కు చెందిన శ్రీ అన్నమయ్య భజన మండలి బృందానికి ఆహ్వానం అందింది. దీంతో శనివారం వారు స్థానిక కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక చేసి అనంతరం యాదాద్రికి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో భజన మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు బాచిమంచి కొండయ్య, గౌరవ అధ్యక్షులు గుండా సుశీలమ్మ, కన్వీనర్ ఆకుల రాము, ప్రధాన గాయకుడు చప్పిడి భిక్షం, రజిని, వెన్న పద్మ, దామెర అనంతలక్ష్మి, సరస్వతి, బద్రీనాథ్, సుబ్బమ్మ, పెద్ది పుష్ప, ఆండాలు, చిన్ని, రమణ తదితరులు పాల్గొన్నారు.

బ్యాగుల పంపిణీ


విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న బుర్రా పుల్లారావు, నాయకులు

చిలుకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్రా పుల్లారావు బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కొండా సైదయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, సర్పంచ్ కొడారు బాబు, సొసైటీ చైర్మన్ జనార్దన్, మాజీ జెడ్పీటీసీ శివాజీనాయక్, ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ రఫీ, పాషా తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ


రాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యరగాని నాగన్నగౌడ్, నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంజి చంద్రమౌళి తండ్రి గంజి రాములు ఇటీవల మృతి చెందారు. శనివారం ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ గొట్టె రామయ్య, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు కుక్కడపు మహేష్ గౌడ్, నాయకులు పాశం రామరాజు, సరిగంటి జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో లక్ష్యాన్ని సాధించొచ్చు


ఎస్‌ఐ ఉద్యోగానికి ఎంపికైన మౌనికను సన్మానిస్తున్న బీఎస్పీ నాయకులు

గరిడేపల్లి : పట్టుదలతో లక్ష్యాన్ని సాధించొచ్చని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్ కుమార్ అన్నారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో ఎస్‌ఐ ఉద్యోగానికి ఎంపికై న మల్లికంటి మౌనికను శనివారం బీఎస్పీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ నర్సింహారావు, ఉపాధ్యక్షుడు రామస్వామి, వీరంజీ, పవన్‌కుమార్, అజయ్ ఉన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన

మఠంపల్లి : మండలంలో గృహలక్ష్మి పథకం దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు ఎంపీడీఓ జానకిరాములు తెలిపారు. శనివారం మండలంలోని లాలితండా, కొత్తతండా, అల్లీపురం, మఠంపల్లి, పెదవీడు, తదితర గ్రామాల్లో దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి పరిశీలన చేశారు. ఎంపీఓ ఆంజనేయులు, కార్యదర్శులు లక్ష్మణ్‌నాయక్, నరేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

రెండవ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

మేళ్లచెరువు : రెండవ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేస్తానని ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందన్నారు. వారు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం అన్యాయమన్నారు. కేంద్రం 50 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సాగుకు నీరొచ్చేనా..


మునగాలలో బీడు భూములు


ఆయకట్టులో ముదిరిన వరినారు

- ముదిరిపోతున్న వరినారు
- బీడుభూములుగా ఏడువేల ఎకరాలు
- ఆందోళనలో రైతులు

మునగాల : వానాకాలం సీజన్ ప్రారంభమై నెల రోజులు దాటుతోంది. అయినా సాగర్ ఎడమ కాలువకు చుక్క సాగు నీరు విడుదల కాకపోవడంతో ఆయకట్టు ప్రాంత రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. దీంతో మండల పరిధిలోని సాగర్ ఎడమ కాలువతో పాటు అనుబంధంగా ఉన్న నాలుగు ఎత్తిపోతల పథకాల కింద సుమారు ఏడు వేల ఎకరాలు సాగు నీరు లేక బీడు భూములుగా మిగిలిపోయాయి. గత నెలలో వర్షాలు పుష్కలంగా కురిసి సాగర్‌కు ఎగువన ఉన్న ప్రాజెక్ట్‌లకు వరద నీరు వచ్చి చేరుతుండడంతో రైతాంగంలో ఆశలు చిగురించాయి. కానీ ప్రస్తుతం వర్షాల జాడే లేకపోవడంతో సాగర్ ప్రాజెక్టుకు నీరు రాకపోవడంతో ప్రాజెక్ట్ నిండే జాడ కన్పించడం లేదు. దీంతో ఈ సీజన్ సాగు అవుతుందా, కాదా అని మండలంలోని రైతాంగం తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు. ప్రస్తుతం సాగర్ ప్రాజెక్ట్‌లో నీటిమట్టం కనిష్ఠ స్థాయికి చేరుకున్నప్పటికీ రైతాంగం అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటిని విడుదల చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇక సాగు నీరు రాకపోవడంతో మండలంలోని ఆయకట్టు ప్రాంతం వ్యవసాయ కూలీలు జీవనోపాధి నిమిత్తం మెట్ట ప్రాంతాలలో సాగుచేసిన పత్తి చేలల్లో కలుపు తీత పనులకు వెళ్తున్నారు.

బీడుభూములుగా మారాయి



సాగు నీరు లేక ఆయకట్టులో వందల ఎకరాలు బీడు భూములుగా మారాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గతంలో సాగర్ ప్రాజెక్ట్‌లో కనీస నీటి మట్టం ఉన్న సమయంలో కూడా ఎడమకాలువకు అధికారులు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం నీటి విడుదల విషయంలో అధికారులు నోరు విప్పకపోవడం సమంజసం కాదు.

– కాసర్ల వెంకట్, రైతు, మునగాల

సాగునీరు విడుదల చేయాలి



సాగర్ ఎడమకాలువకు సాగునీటిని యుద్ధప్రాతిపదికన విడుదల చేయాలి. అవసరమైతే శ్రీశైలం ప్రాజెక్టు నుంచి సాగర్ ప్రాజెక్ట్‌కు నీటిని తరలించి సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు రైతాంగాన్ని ప్రభుత్వాన్ని ఆదుకోవాలి.

– మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకుడు, మునగాల

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి


హుజూర్‌నగర్ : నవజాత శిశువుల వార్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : సీఎం కేసీఆర్ పాలనలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతీయ వైద్యశాలలో ఆధునీకరించిన నవజాత శిశువుల వార్డును శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో రాష్ట్రం వైద్య రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రులు కార్పొరేట్ హాస్పిటళ్లకు దీటుగా మారాయని చెప్పారు. ప్రస్తుతం సర్కార్ దావాఖానలో కార్పొరేట్ వైద్యం అందుతుందని, అన్నిరకాల వసతులు సమకూరడంతో ప్రసవాల సంఖ్య కూడా పెరిగిందని, అంతేకాకుండా 70 శాతం పైగా సాధారణ కాన్పులు జరగడం సంతోషకరమన్నారు. సూర్యాపేటలో జరిగే సీఎం కేసీఆర్ సభకు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు అభిమానులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. హాస్పిటల్‌లో పలు వార్డులను ఎమ్మెల్యే పరిశీలించి వైద్య సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటిండెంట్ డాక్టర్ కరుణ్‌కుమార్, డాక్టర్లు ప్రవీణ్‌కుమార్, రవికుమార్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఎంపీపీలు గూడెపు శ్రీనివాస్, పెండెం సుజాతాశ్రీనివాస్ గౌడ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, జేఎస్‌డీ సైదులు, ఎం.రాంబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రత్యానాయక్ మృతి తీరని లోటు

పాలకవీడు : మండలంలోని శూన్యపహాడ్ గ్రామానికి చెందిన పెద్దకాపు రమావత్ రత్యానాయక్ (108) మృతి గ్రామానికి తీరని లోటని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం ఆయన రత్యానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో ప్రతి కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన రత్యానాయక్ యువతకు మార్గదర్శనమన్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

మత్స్య సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించాలి


హుజూర్‌నగర్ : ఎమ్మెల్యే సైదిరెడ్డిని సన్మానిస్తున్న మత్స్య సొసైటీ సభ్యులు

హుజూర్‌నగర్ : మత్స్య సహకార సంఘాన్ని సభ్యులు అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలం రాయినిగూడెం సూరలదేవి చెరువు మత్స్య సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులు శనివారం ఎమ్మెల్యేను పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి, మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో చైర్మన్ వాడపల్లి నరసయ్య, వైస్ చైర్మన్ వెంకట్ నర్సు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, సర్పంచ్ జ్యోతి రామారావు, నాయకులు విజయ్, గురవయ్య, వెంకన్న, గురుస్వామి, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు శంభయ్య, గోపి, మమత, అబ్దుల్‌రహీం, జాఫర్‌లకు మంజూరైన రూ.1.56 లక్షలు విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ జగన్‌నాయక్, మాజీ ఎంపీపీ కొండానాయక్, ఎంపీటీసీ నాగిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, నవీన్‌నాయక్, బాలునాయక్, కోటానాయక్, మామిడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం


కోదాడలో సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్లు

కోదాడ : పట్టణంలో శనివారం కోదాడ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ ఫొటోగ్రాఫర్లు బొమ్మల వెంకన్న, జూలూరు బసవయ్య, నక్కా సురేష్‌బాబు, రాంబాబును శాలువాలు, పూలమాలలతసన్మానించారు. కార్యక్రమంలో నరసింహ, రమేష్, నరేష్, నాగరాజు, ఖాదర్, అల్లిక శ్రీను, అహ్మద్, శేషు, స్వామి, హనుమంతరావు, శ్రావణ్, మణి, నాగేందర్, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే దళితబంధు ఇవ్వాలి

మునగాల : దళితబంధు రాజకీయాలకతీతంగా అర్హులకే కేటాయించాలని బరాఖత్‌గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన ఎస్సీ కులస్తులు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, మంగయ్య, బాలకృష్ణ, రఘు కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ దళారులు వారి అనుచరులనే దళితబంధు పథకానికి ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో ఎస్సీ మాల వర్గానికి చెందిన దళితులు ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ కొందరిని మాత్రమే ఎంపిక చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామంలో అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అర్హత కలిగిన వారిని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

విశ్వబ్రాహ్మణులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం


నేరేడుచర్లలో మాట్లాడుతున్న విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు మల్లాచారి

నేరేడుచర్ల : రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్షల ఆర్థికసాయం ఇస్తున్న బీసీ కుల వృత్తిదారులలో విశ్వబ్రాహ్మణులను ఎంపిక చేయకపోవడం అన్యాయమని ఆ సంఘం మండల అధ్యక్షుడు తునికపాటి మల్లాచారి అన్నారు. శనివారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వబ్రాహ్మణులు ఎక్కువ శాతం కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, కానీ ప్రభుత్వం వారిని విస్మరించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు చేసిన అన్యాయం, వివక్షకు నిరసనగా రానున్న ఎన్నికల్లో తగిన ముల్యం చెలిస్తామన్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు మండోజు సతీష్, జానకిరామాచారి, వెంకటేశ్వర్లు, లింగాచారి, ఉపేంద్రచారి, బ్రహ్మచారి, శోభన్‌బాబు, పుల్లాచారి, శివకృష్ణాచారి, శేఖర్, వంశీకృష్ణ, వేణు, వెంకటాచారి, శ్రీను, సైదాచారి, శంకరాచారి, తదితరులు ఉన్నారు.

యువత ఓటు నమోదు చేసుకోవాలి


హుజూర్‌నగర్ : 5కే రన్‌లో పాల్గొన్న అధికారులు, నాయకులు


చిలుకూరులో 5కే రన్‌లో పాల్గొన్న తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు

హుజూర్‌నగర్ : పట్టణంలో ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో రెవెన్యూ, పోలీసు అధికారులు శనివారం 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి కొత్తబస్టాండ్ వరకు స్థానికులతో కలిసి ప్లకార్డులతో రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కమలాకర్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ తమ ఓటును నియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేరేడుచర్ల తహసీల్దార్ సైదులు, సీఐ రామలింగారెడ్డి, ఎస్‌ఐ హరికృష్ణ, డీటీ లావణ్య, ఆర్‌ఐలు షరీఫ్, అప్పారావు, నర్సయ్య, ఎంపీఓ లావణ్య, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, యల్లావుల రాములు, బీఎల్‌ఓలు, ఆశా వర్కర్లు, స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ఆవశ్యకతపై 5కే రన్

చిలుకూరు : ఓటు హక్కు వినియోగం, ఆవశ్యకతపై మండల కేంద్రంలో శనివారం అధికారులు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో 5కే రన్ నిర్వహించారు. అర్హత కలిగిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, ఎంపీడీఓ ఈదయ్య, సర్పంచ్ కొడారు బాబు, గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్యగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీపీఎం నుంచి మండల కమిటీ సభ్యుడు సస్పెన్షన్

మునగాల : నరసింహులగూడెం మాజీ సర్పంచ్, సీపీఎం మండల కమిటీ సభ్యుడు నందిపాటి వెంకయ్యను సీపీఎం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంకయ్య గత కొంతకాలంగా పార్టీకి దూరంగా ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. అధికార పార్టీ ఇచ్చే తాయిలాలకు, దళితబంధుకు ఆశపడి పార్టీకి నమ్మకద్రోహం చేసిన వారిని ప్రజలు సహించరని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి, డీవైఎఫ్‌ఐ జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వినోద్, బత్తిని తరుణ్, పాలబిందెల నవీన్, నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి


నేరేడుచర్ల : సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్

కోదాడ : సూర్యాపేటలో ఆదివారం జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం కోదాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సభకు కోదాడ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

కోదాడరూరల్ : జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు గడిపూడి శ్రీకాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కలకొండ బాలకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని చిమిర్యాలలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామ శాఖ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రావు, నల్లూరి అప్పారావు, ఎంపీటీసీ కలకొండ సౌజన్య, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేరేడుచర్ల : సూర్యాపేటలో ఆదివారం జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు కోరారు. శనివారం వారు నేరేడుచర్ల పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ సభకు నేరేడుచర్ల పరిధిలోని అన్ని వార్డుల నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, నాయకులు కొణతం సత్యనారాయణరెడ్డి, మార్కెండేయ, ఆదిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రావు, రాములు, బాషా, భరత్, ఖరీముల్లా, చంద్రయ్య, రాజేష్ తదితరులు ఉన్నారు.

మఠంపల్లి : సూర్యాపేటలో ఈనెల 20న సీఎం కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జ్, మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో జెడ్పీటీసీ జగన్‌నాయక్, మాజీ ఎంపీపీ కొండానాయక్, నాయకులు క్రిష్ణంరాజు, నాగిరెడ్డి, లక్ష్మీనరసింహరాజు, వెంకటరమణ, నవీన్‌నాయక్, హఫీజ్‌ఖాన్, సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

మేళ్లచెరువు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నిరంజన్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే వారు గుర్తుపట్టేలా విధుల్లో ఉన్న సిబ్బంది తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలన్నారు. స్టాఫ్ నర్సులు షిఫ్టుల వారిగా విధులు నిర్వహించాలన్నారు. చింతలపాలెం మండలకేంద్రంలో త్వరలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విధులకు హాజరుకాని వారి వేతనాలు నిలిపివేశారు. విధులకు హాజరుకాని అటెండర్ సైదులు వేతనం నిలిపివేయాలని ఆదేశించారు. ఆయనవెంట డాక్టర్ నజియా, సిబ్బంది ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి మాజీ సర్పంచ్


గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

మునగాల : మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీపీఎం మండల కమిటీ సభ్యుడు నందిపాటి వెంకయ్య ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి శనివారం తన అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్‌లో చేరారు. శనివారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. కాగా వెంకయ్య 2006లో సీపీఎం నుంచి సర్పంచ్‌గా గెలుపొందాడు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఎస్పీ ధర్నా


ధర్నా చేస్తున్న బీఎస్పీ నాయకులు

నేరేడుచర్ల : బీసీ కులవృత్తిదారులకు అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయంలో ప్రభుత్వం వివక్షను చూపడం అన్యాయమని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. శనివారం బీఎస్పీ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. బీసీ ఆర్థికసాయం అధికార పార్టీ నాయకులకే కేటాయించడం విడ్డురంగా ఉందన్నారు. అర్హులైన వారిని గుర్తించి బీసీ ఆర్థికసాయానికి ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నర్సింహరావు, రామస్వామి, నాగార్జున, వెంకటేశ్వర్లు, గోవర్ధన్, నవీన్, వీరాంజనేయులు, స్వరూపరావు, పవన్‌కుమార్, విజయలక్ష్మి, మౌనిక, శశిధర్ తదితరులు ఉన్నారు.

పోస్టల్ సిబ్బందిపై ఫిర్యాదు

హుజూర్‌నగర్ : ప్రతివాదికి పంపిన లీగల్ నోటీస్ తిరిగి వచ్చిన తర్వాత తనకు ఇవ్వకుండా ఎక్కడో పడవేసిన పోస్టల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హుజూర్‌గనర్ బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు శనివారం సూర్యాపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్‌కు రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు పంపినట్లు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ విషయమై పోస్టల్ అధికారులు సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి


నేరేడుచర్ల : సమావేశంలో మాట్లాడుతున్న పారేపల్లి శేఖర్‌రావు

నేరేడుచర్ల : నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నేరేడుచర్లలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయకట్టులో వరినారు ముదిరిపోతోందని, భూగర్భ జలాలు అడుగంటడటంతో బోర్లు, బావులు కింద పొలాలు ఎండిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.నగేష్, రైతు సంఘం నాయకులు తిరుపతయ్య, మీనయ్య, సైదులు, ఏసు, జానీ తదితరులు ఉన్నారు.

మఠంపల్లి : సాగర్ ఎడమకాలువకు సాగునీటిని విడుదల చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండునాయక్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం సాగు నీటిని విడుదల చేయకపోవడంతో నీరందక వరినారు ఎండిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి మాలోతు బాలు, సయ్యద్ రన్మియా, తిరపతయ్య, వినోద్, లింగయ్య, పెదవెంకన్న, రాము, తదితరులు పాల్గొన్నారు.

నిండుకుండలా మాధవరం చెరువు


అలుగు పోస్తున్న మాధవరం చెరువు

మునగాల : మండలంలోని మాధవరం చెరువుకు వరదనీరు వచ్చి చేరడంతో నిండుకుండలా మారి అలుగు పోస్తోంది. ఎగువన గల చివ్వెంల మండలంలోని నామవరం చెరువుకు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్ కాలువ ద్వారా వరదనీరు వచ్చి చేరి ఆ నీటి వరద మాధవరం చెరువుకు చేరుతుండడంతో చెరువు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. అలుగు ద్వారా వరదనీరు మండలంలోని మొద్దుల చెరువు, ఎర్రచెరువులోకి వచ్చి చేరుతుండడంతో మరో వారం రోజుల్లో రెండు చెరువులు కూడా పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉంది. దీంతో ఈ మూడు చెరువుల కింద సుమారు ఏడు వందల ఎకరాల భూమి సాగులోకి వచ్చే అవకాశముందని ఆయా చెరువుల కింద గల రైతులు తెలిపారు.

రుణమాఫీ నగదు జమ

చిలుకూరు : చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నగదు జమ అయితున్నట్లు సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్ తెలిపారు. శనివారం చిలుకూరు పీఏసీఎస్ సొసైటీ కార్యాలయంలో రుణమాఫీ అయిన రైతుల జాబితాను ప్రదర్శించి మాట్లాడారు. సంఘం పరిధిలో సుమారుగా 3 వేల మంది రైతులకు 7 కోట్ల 76 లక్షల 80 వేల రుణమాఫీకి సంబంధించి ప్రస్తుతం 2 కోట్ల 78 లక్షల 52 వేల నగదు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, డైరెక్టర్లు కస్తూరి సైదులు, బెల్లంకొండ సైదులు, సోమయ్య, రాంబాబు, సీఈవో లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్ పోలీసులపై చర్యలు తీసుకోవాలి


నేరేడుచర్లలో నిరసన వ్యక్తం చేస్తున్న పీఓడబ్ల్యూ మహిళా సంఘం నాయకులు

నేరేడుచర్ల : ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో గిరిజన మహిళను దొంగతనం నేపంతో హింసించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం నేరేడుచర్లలో పీఓడబ్ల్యూ మహిళా సంఘం నాయకురాళ్లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కన్వీనర్ మరియమ్మ మాట్లాడుతూ అభం, శుభం తెలియని గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం నేరమన్నారు. ఈ ఘటనకు కారణమైన పోలీసులపై సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరిపించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకురాళ్లు మల్లేశ్వరి, పావని, మారేమ్మ, మౌలాంబి, మంగమ్మ, నీలమ్మ, ఫాతిమా ఉన్నారు.

బీసీల కోసం పోరాడే నాయకుడు జ్ఞానేశ్వర్

హుజూర్‌నగర్ : బీసీల హక్కుల కోసం పోరాడే నాయకుడు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అని టీడీపీ నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కాసాని జ్ఞానేశ్వర్ జన్మదినం సందర్భంగా హుజూర్‌నగర్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.వెంకటేశ్వర్లు, ఎం.సైదులు, చల్లా వంశీ, సాంబ, జాను తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుపై ప్రకటన చేయాలి

కోదాడ : కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, దీనిపై ఆదివారం సూర్యాపేటలో జరిగే సభలో సీఎం కేసీఆర్ ప్రకటన చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బడుగుల సైదులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. లక్షల మంది ఉద్యోగుల జీవితాలను ప్రభావితం చేసే ఈ నిర్ణయాన్ని వెంటనే ప్రకటించి సీపీఎస్ ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. పాత పెన్షన్ విధానం వల్ల ప్రభుత్వంపై ఏమాత్రం భారం పడదని అన్నారు.

కార్మికులపై నిర్లక్ష్య వైఖరి తగదు

గరిడేపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తగదని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు శనివారం డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు నిర్ణయించిన ప్రకారం పనికి తగిన వేతనాలు ఇవ్వాలని పంచాయతీ కార్మికులు సమ్మె చేసినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. కేసీఆర్ మొండి వైఖరి వీడి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.